క్లుప్తంగా

ఆధ్యాత్మికంతోనే మానసిక ప్రశాంతత

తలమడుగు: ఆధ్యాత్మికంతోనే మానసిక ప్రశాతతం లభిస్తుందని జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ అన్నారు. శనివారం మండలంలోని బరంపూర్ కొండపై వెలసిన శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో దిలీప్ కుమార్, సర్పంచ్ భగీరథ భాయి, పంచాయతీ సెక్రటరీ అనిల్‌రెడ్డి, ఆలయ కమిటీ అధ్యక్షుడు కేదారేశ్వర్ రెడ్డి, మల్లేష్, ప్రతాప్ పాల్గొన్నారు.

బాలికలపై వివక్ష చూపకూడదు

ఆదిలాబాద్‌టౌన్: బాలికలపై వివక్ష చూపకూడదని మహిళ సాధికారత కేంద్రం డిస్ట్రిక్ట్ మిషన్ కోఆర్డినేటర్ యశోద అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ గజిటెడ్ నెంబర్ 1 ఉన్నత పాఠశాలలో బాలికల సంరక్షణ, హక్కులు, ఆరోగ్యం, విద్య, సామాజిక ఎదుగుదల వంటి అంశాల గురించి వివరించారు. అంతకు ముందు సంతకాల సేకరణ చేపట్టారు. కార్యక్రమంలో సఖీ నిర్వాహకురాలు సరస్వతి, పాఠశాల ప్రిన్సిపాల్ నీలాదేవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సర్పంచుల పదవీకాలం పొడిగించాలి

ఆదిలాబాద్‌రూరల్: నిధులు లేక అప్పుల పాలైన సర్పంచ్‌ల పదవీ కాలం పొడిగించేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని శనివారం మండలంలోని సర్పంచ్‌లు ఎంపీడీవో లక్ష్మీకాంత్ రావుకు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. సర్పంచ్‌లకు రావాల్సిన నిధులు పెండింగ్‌లో ఉండడంతో ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నామన్నారు. కరోనా సమయంలో రెండేళ్ల సమయం వృథా అయిందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పదవికాలం పొడిగించాలన్నారు.

జయప్రదం చేయండి

ఎదులాపురం: అయోధ్యలో శ్రీరాముడి ప్రాణప్రతిష్ఠాపన సందర్భంగా ఈనెల 22న ఆదిలాబాద్ ఛాంబర్ ఆఫ్ కామర్స్, కిరాణ మర్చంట్ అసోసియేషన్‌ల ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న శోభాయాత్రను జయప్రదం చేయాలని వర్తక సంఘం జిల్లా అధ్యక్షుడు కమల్ కిషోర్ అగర్వాల్ పిలుపునిచ్చారు. శనివారం జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడారు. ఉదయం 9 గంటలకు మార్వాడీ ధర్మశాల నుంచి శోభాయాత్ర ప్రారంభమవుతుందన్నారు. కార్యక్రమంలో చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రధాన కార్యదర్శి గంద్రత్ సంతోష్, ఆర్య వైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడు రాజేశ్వర్ కొత్తావార్, కిరాణా మర్చంట్ అసోసియేషన్ ప్రతినిధులు వట్టం నర్సయ్య పాల్గొన్నారు.

రోడ్డు నిబంధనలు పాటించాలి

ఇచ్చోడ: రోడ్డు నిబంధనలు పాటిస్తేనే రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చని ఎంవీఐ ప్రదీప్‌కుమార్ గౌడ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని షార్ప్ గార్డెన్‌లో రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా వాహనదారులకు అవగాహన కల్పించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ.. వాహనాలను జాగ్రత్తగా నడపాలన్నారు. కార్యక్రమంలో ఇచ్చోడ సెకండ్ ఎస్సై ఆనంద్‌సాగర్, ప్రైవేట్, స్కూల్ బస్సుల డ్రైవర్లు పాల్గొన్నారు.

కొనసాగుతున్న జాతర

ఉట్నూర్‌రూరల్: మండలంలోని సాలెవాడ గ్రామంలో మహాదేవు జాతర కొనసాగుతోంది. జాతర నిర్వాహకులు కబడ్డీ, క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నారు. మహారాష్ట్ర నుంచి భక్తులు అధిక సంఖ్యలో వచ్చి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. జాతరలో మిఠాయిలు, ఆటబొమ్మల దుకాణాలు వెలిశాయి. త్వరలోనే కుస్తీ పోటీలు నిర్వహించడం జరుగుతుందని సర్పంచ్ నందకుమార్, ఎంపీటీసీ రవీందర్, నిర్వాహకులు రాందాస్, అందుసింగ్ పేర్కొన్నారు.

కేంద్ర పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

నేరడిగొండ: కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని బీజేపీ జిల్లా నాయకులు చొక్కపెల్లి రాములు, కొప్పుల గంగారెడ్డిలు అన్నారు. శనివారం మండలంలోని వడూర్, వాగ్ధారి, తేజాపూర్, దర్బతండా గ్రామాల్లో ఏర్పాటు చేసిన వికసిత్ భారత్ సంకల్ప యాత్ర సమావేశాల్లో పథకాల గురించి వివరించారు. అనంతరం పోస్టర్ ఆవిష్కరించారు.

లోక్ అదాలత్ ద్వారా కేసులు పరిష్కరించుకోవాలి

ఇంద్రవెల్లి: గ్రామీణ ప్రాంత యువత, విద్యార్థులకు చట్టాలపై అవగాహన ఉండాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి సీహెచ్‌వీఆర్ఆర్ వరప్రసాద్ అన్నారు. శనివారం మండలంలోని హీరపూర్ పరిధిలోని లాల్‌టెకిడి గ్రామంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. చిన్నచిన్న కేసులుంటే వాటిని లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించుకోవాలన్నారు. ఎస్సీ, ఎస్టీలతో పాటు మహిళలకు ఉచితంగా న్యాయ సేవలు అందించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో న్యాయ సేవాధికా రి సంస్థ ప్రధాన కార్యదర్శి క్షమదేశ్ పాండే, బోథ్ న్యాయమూర్తి హుస్సేన్, మెస్రం చిన్ను పటేల్, ఎస్సై సునీల్, సర్పంచ్ నాగోరావ్, సిరికొండ జెడ్పీటీసీ రఘురాం పాల్గొన్నారు.

ఇంటింటికీ అయోధ్య అక్షింతలు

నార్నూర్: అయోధ్య అక్షింతలను ఇంటింటికీ చేర్చే బాధ్యతను హిందూ ఉత్సవ కమిటీతో పాటు గ్రామానికి చెందిన యువత తీసుకోవాలని హిందూ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు జ్ఞానోబా పుష్కర అన్నారు. శనివారం మండలంలోని ఏంపల్లి గోండు గుడా నుంచి భారీ ర్యాలీతో ఆదివాసీ గిరిజనులు ఆంజనేయస్వామి ఆలయానికి చేరుకున్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించి వారికి అక్షింతలు అందజేశారు. ఈనెల 22న ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలని కోరారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

తాంసి: భీంపూర్ మండలంలోని అర్లి(టి) గ్రామంలో శనివారం అయోధ్య అక్షింతలను ఇంటింటా పంపిణీ చేశారు. గ్రామంలోని ఆలయం నుంచి ర్యాలీగా వెళ్లి పంపిణీ చేశారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు లస్మన్న, ఉల్లాస్ పటేల్, యువకులు నితిన్, రామన్న, విలాస్ పాల్గొన్నారు.

బోథ్: మండలంలోని పట్నాపూర్ గ్రామంలో గ్రామస్తులు అయోధ్య అక్షింతలను శనివారం పంపిణీ చేశారు. ఇంటింటికీ తిరుగుతూ అక్షింతలను అందజేశారు. ఈనెల 22న సాయంత్రం 5 గంటల్లోపు ప్రతీ ఇంట్లో దీపాలు వెలిగించాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ పంద్రం సుగుణ, న్యాయవాది పంద్రం శంకర్, ఆత్రం దేవిదాస్, తొడసం వినోద్, రాజు, గోపాల్, నారాయణ, శ్రీనివాస్, నాగోరావ్, సంతోష్ పాల్గొన్నారు.

నేరడిగొండ: మండలంలోని కొర్టికల్(బి) గ్రామంలో శనివారం అయోధ్య అక్షింతలతో శోభాయాత్ర నిర్వహించారు. మహిళలు మంగళహారతులతో ఇంటింటికీ తిరుగుతూ.. అయోధ్య అక్షింతలను పంపిణీ చేశారు.

సిరికొండ: మండల కేంద్రంతో పాటు చిమ్మన్‌గూడి గ్రామంలో అయోధ్య అక్షింతలను పంపిణీ చేశారు. మహిళలు మంగళహారతులతో తరలివచ్చారు. పెద్ద ఎత్తున జై శ్రీరాం అంటూ.. నినాదాలు చేశారు.



నేరడిగొండ: శోభాయాత్రలో పాల్గొన్న మహిళలు



తాంసి: పంపిణీ చేస్తున్న గ్రామపెద్దలు



నార్నూర్: అంక్షింతలు అందజేస్తున్న నాయకులు

ఆలయాన్ని శుద్ధి చేసిన నాయకులు

బోథ్: అయోధ్యలో శ్రీరాముని విగ్రహ ప్రతిష్ఠాపన సందర్భంగా దేశంలోని ఆలయాలను శుభ్రం చేయాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ పిలుపు నివ్వడంతో శనివారం మండల కేంద్రంలోని పంచముఖ హనుమాన్ ఆలయాన్ని విశ్వహిందూ పరిషత్ నాయకులు, భజరంగ్‌దళ్, బీజేపీ నాయకులు నీటితో శుభ్రం చేశారు. ప్రతీ గ్రామంలోని ఆలయాలను శుభ్రం చేయాలన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు గొర్ల రాజు యాదవ్, విశ్వహిందూ పరిషత్ జిల్లా సహ కార్యదర్శి పాలిక్ రమేశ్, భజరంగ్ దళ్ పట్టణ సమ్యోజక్ గంగాజీ నిఖిల్, ఎర్రోళ్ల సతీష్, వడ్లకొండ శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఆకట్టుకున్న శ్రీరాముడి చిత్రాలు

నేరడిగొండ: మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం విద్యార్థినులు రాముడిపై అభిమానాన్ని చాటారు. శనివారం విద్యార్థినులు పేపర్‌పై సీతారాముల చిత్రాలను గీశారు. ఈ చిత్రాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి.

ప్రతీ ఇంట్లో దీపాలు వెలిగించాలి

● ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్

ఆదిలాబాద్: ఈనెల 22న అయోధ్యలో రాముడి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం సందర్భంగా ప్రతీఇంటిలో దీపాలు వెలిగించాలని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ పిలుపునిచ్చారు. శ్రీ లాలా రాధేశ్యాం ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం ఇంటింటికీ దీపాలు, హనుమాన్ చాలీసా పుస్తకాలు పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. 22న ప్రతిష్ఠాపన మహోత్సవాలను ప్రతి ఇంటా అంగరంగ వైభవంగా నిర్వహించుకోవాలని కోరారు. అలాగే జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న శోభాయాత్రను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు లాల మున్న, లాలా అర్జున్, జోగు రవి, లోక ప్రవీణ్ రెడ్డి, సోమరవి, గజానన్ రెడ్డి, రాజేష్, ముకుంద్, కృష్ణ, దాము, సంతోష్ పాల్గొన్నారు.



హనుమాన్ చాలీసా పుస్తకాలు అందిస్తున్న ఎమ్మెల్యే

క్యాలెండర్ ఆవిష్కరణ

ఆదిలాబాద్: పిప్పల్‌ధరి మండల సాధన కమిటీ క్యాలెండర్‌ను శనివారం ఎమ్మెల్యే పాయల్ శంకర్ క్యాంప్ కార్యాలయంలో ఆవిష్కరించారు. అంతకు ముందు కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించారు.కార్యక్రమంలో సాధన కమిటీ అధ్యక్షుడు తెలంగ్ బాపురావు, యువకులు మునేశ్వర్ విజయ్, బండారి ప్రణీత్, గంగన్న, నరేశ్, దినేష్, భగత్ మహేశ్, విజయకుమార్ పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక కృషి

● ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

ఇంద్రవెల్లి: మారుముల గ్రామాల అభివృద్ధికి ప్రత్యేకంగా కృషి చేస్తానని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. శనివారం మండలంలోని మర్కగూడలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సన్మాన కార్యక్రమానికి హాజరయ్యారు. గ్రామస్తులు చప్పుచప్పుళ్లతో ఘన స్వాగతం పలికారు. మారుమూల గ్రామాల్లో నెలకొన్న సమస్యలు తనకు తెలుసని, ప్రతీ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానన్నారు. కాంగ్రెస్ ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీలను తప్పకుండా అమలు చేస్తుందన్నారు. ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులు కుమ్ర ఈశ్వరిబాయి, సర్పంచ్ కొడప భీంరావ్, ముఖడే ఉత్తం, మహ్మద్ మసుంద్, సోమోరే నాగోరావ్, మహ్మద్ జహీర్, పవార్ దుదిరాం, జునైద్ పాల్గొన్నారు.



సన్మానం చేస్తున్న ఆదివాసీ గిరిజనులు

ఎమ్మెల్యేను కలిసిన సీపీఐ నాయకులు

ఎదులాపురం: ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జును శనివారం సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి సిర్ర దేవేందర్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యేగా ఎన్నిక కావడం పట్ల అభినందనలు తెలిపారు. ఆయన వెంట సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చిలుక దేవిదాస్, సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యుడు ఎస్‌కే ఫయాజ్ ఉన్నారు.

చట్టాలపై అవగాహన అవసరం

తలమడుగు: మహిళలకు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని బాలికల సంరక్షణ అధికారి కృష్ణవేణి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని వసుంధర మండల సమైక్య కార్యాలయంలో, జెడ్పీ పాఠశాలలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. జాతీయ బాలికల దినోత్సవ వారోత్సవాలు ప్రతీ సంవత్సరం జనవరి 24న నిర్వహించబడుతుందన్నారు. సమాజంలో బాలికల సంరక్షణ, హక్కులు, ఆరోగ్యం, విద్య తదితర అంశాలపై అవగాహన కల్పించారు. భేటీ బచావో భేటీ పడావోపై ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం వెంకట్‌రావు, ఉపాధ్యాయులు, కార్యక్రమంలో సఖీ సిబ్బంది నాగమణి మహిళా సాధికారత నిఖిలేశ్వర్, మండల సమైక్య డీఆర్డీఏ సెర్ప్ డీపీఎం శోభారాణి, బ్యాంకు లింకేజీ, డీపీఎం మార్కెటింగ్ శోభ రాణి, ఏపీఎం స్వామి, తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులతో ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు

ఎస్ఎంసీ ఎన్నికల షెడ్యూల్ విడుదల

గుడిహత్నూర్: మండలంలోని తోషం జెడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన పేరెంట్స్ మీటింగ్‌లో నూతన పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికలకు షెడ్యూల్ విడుదల చేశారు. ఈసందర్భంగా హెచ్ఎం గోపాల్‌సింగ్ తిలావత్ మాట్లాడుతూ.. పాఠశాల అభివృద్ధికి ఏర్పాటయ్యే కమిటీ వివిధ అంశాలను పాటించేలా చూడాలని కోరారు. ముఖ్యంగా విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు రావడం, ప్రతిఒక్కరూ ప్రభుత్వ పాఠశాలలోనే చదివే విధంగా చర్యలు తీసుకోవడం, ఆంగ్ల బోధన అందేలా కృషి చేయాలన్నారు. పదవి ముగిసిన ఎస్ఎంసీ సభ్యులను పాఠశాల సిబ్బంది సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, పాత ఎస్ఎంసీ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



ఎన్నికల షెడ్యూల్ విడుదల చేస్తున్న హెచ్‌ఎం

29న ఎస్ఎంసీ కమిటీ ఎన్నిక

నేరడిగొండ: మండల కేంద్రంలోని జెడ్పీఎస్ఎస్ పాఠశాల స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ (ఎస్ఎంసీ)ని ఈనెల 29న ఎన్నుకోనున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మ తెలిపారు. పాఠశాలలోని నోటీసు బోర్డుపై పోషకుల జాబితాను ప్రదర్శించడం జరిగిందన్నారు. పోషకులు ఎన్నికల్లో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ఓటరుగా నమోదు చేసుకోవాలి

తాంసి: 18 ఏళ్లు నిండిన యువతీ, యువకులు ఓటరుగా నమోదు చేసుకోవాలని తాంసి డిప్యూటీ తహసీల్దార్ విష్ణు కోరారు. మండలంలోని పొన్నారి గ్రామంలో శనివారం నిర్వహించిన ప్రత్యేక ఓటర్ నమోదును పరిశీలించారు. గ్రామాల్లో అవగాహన కల్పించి ఓటరు నమోదు, మార్పులు, చేర్పులు చేపట్టాలని సూచించారు. వారి వెంట సర్పంచ్ అశోక్, బీఎల్‌వో దేవమ్మ, తదితరులు ఉన్నారు.

బోథ్: మండల వ్యాప్తంగా పోలింగ్ కేంద్రాల్లో శనివారం ప్రత్యేక క్యాంపులు నిర్వహించారు. 18 ఏళ్లు నిండిన వారు ఓటరుగా నమోదు, ఓటర్ల అడ్రస్ మార్పు కోసం ఓటర్ల నుంచి అధికారులు, బీఎల్‌వోలు దరఖాస్తులు స్వీకరించారు. పోలింగ్ కేంద్రాలను తహసీల్దార్ సుభాష్‌చందర్ పరిశీలించారు. ఆదివారం కూడా ప్రత్యేక క్యాంపు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. సంబంధిత పోలింగ్ కేంద్రాల్లో దరఖాస్తులను అందించాలన్నారు.



పరిశీలిస్తున్న డిప్యూటీ తహసీల్దార్

కనీస వేతనాలు చెల్లించాలని వినతి

కైలాస్‌నగర్: గత 22 సంవత్సరాలుగా విద్యుత్‌శాఖలో పని చేస్తున్న తమ సమస్యలను పరిష్కరించాలని స్పాట్ బిల్లింగ్ ఆపరేటర్లు కోరారు. శనివారం ఎన్‌పీడీసీఎల్ సీఎండీ వరుణ్‌రెడ్డిని కలిసి తమ సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు. పీసురేటు విధానంలో పనిచేస్తున్న తమకు 15 రోజులు మాత్రమే పని కల్పిస్తున్నారని, నెల రోజుల పాటు పని కల్పించడంతో పాటు పీసురేటు విధానాన్ని రద్దు చేసి కనీస వేతనాలను చెల్లించాలని కోరారు. పీఎఫ్, సీఎస్ఐ వంటి సౌకర్యాలను కూడా కల్పించాలన్నారు. ఐటీఐ చేసిన వారు ఎంతో మంది ఉన్నారని అలాంటి వారికి ఆపరేటర్లుగా నియమించడంతో పాటు జేఎల్ఎం పోస్టుల్లో 20 శాతం వెయిటేజీ ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో పొచ్చన్న, ఉమాకాంత్, సాయికృష్ణ, ఇమ్రాన్‌ఖాన్, తదితరులు పాల్గొన్నారు.



సీఎండీకి వినతిపత్రం అందజేస్తున్న ఆపరేటర్లు

మెనూ తప్పనిసరి పాటించాలి

తలమడుగు: పాఠశాల విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని తహసీల్దార్ రాజమోహన్ అన్నారు. శనివారం మండలంలోని సుంకిడి ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలన్నారు. మెనూ పాటించకుంటే శాఖపరమైన చర్యలు తప్పని హెచ్చరించారు. సుంకిడి పాఠశాలలో విద్యార్థులకు కిచిడి పెట్టడంతో విద్యార్థుల తల్లిదండ్రులు తహసీల్దార్ దృష్టికి తీసుకెళ్లారు. సాంబారు లేకుండా కిచిడితో విద్యార్థులకు అన్నం తినడం లేదన్నారు. పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ముజిగె మల్లన్నకు పూజలు

బోథ్: మండల కేంద్రంలో ముజిగె మల్లన్నకు భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. శనివారం మండల కేంద్రానికి చేరుకున్న ముజిగె మల్లన్న పల్లకికి గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. 60 రోజుల పాటు గ్రామాల్లో పల్లకి శోభాయాత్ర నిర్వహిస్తామని పల్లకి సేవకులు తెలిపారు. అనంతరం పాట్నాలోని గంగానదిలో మల్లన్న దేవునికి జలాభిషేకం నిర్వహిస్తామన్నారు.

చిన్నారులను బడికి పంపించాలి

బోథ్: చిన్నారులను ప్రతీరోజు బడికి పంపిచాలని మండలంలోని కౌఠ(బి) జెడ్పీ ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయులు నారాయణ రెడ్డి, విద్యార్థుల తల్లిదండ్రులకు సూచించారు. శనివారం పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు. తమ పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబర్చాలన్నారు. కార్యక్రమంలో నాయకులు గంగాధర్, అశోక్ రెడ్డి, వీడీసీ అధ్యక్షులు సురేందర్, విద్యార్థులు పాల్గొన్నారు.

హనుమాన్ చాలీసా పారాయణం

బోథ్: మండల కేంద్రంలోని శివభక్త మార్కండేయ ఆలయంలో శనివారం హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ప్రతీ శనివారం ఆలయంలో హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

విజయవంతం చేయండి

నార్నూర్: తొడసం వంశస్తుల ఆరాధ్య దైవం ఖందేవుని జాతరను విజయవంతం చేయాలని సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బానోత్ గజానంద్ నాయక్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తొడసం నాగోరావ్ కోరారు. శనివారం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో మహా పూజ, జాతర పోస్టర్‌ను ఆవిష్కరించారు. 24న మాన్కాపూర్ సమీపంలో ఉన్న 'మాసే మాల్ పెన్'కు పూజ, 25న మహా పూజ, 26న దేవుని సన్నిధిలో 'నియ్ ఉన్ వల్' (తైల సేవనము) కార్యక్రమాలు ఉంటాయన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ ఆడే సురేశ్, డైరెక్టర్ దుర్గే కాంతారావు, ఉర్వేత రూప్‌దేవ్, చౌహాన్ మహేందర్, షేక్ దాదేఅలీ, జాదవ్ రెడ్డి నాయక్, రాథోడ్ పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల పరిశీలన

బోథ్: మండలంలోని పట్నాపూర్ గ్రామంలో ఉపాధిహామీ పథకం ద్వారా చేపడుతున్న అభివృద్ధి పనులను ఎంపీడీవో సుశీల్ రెడ్డి శనివారం పరిశీలించారు. ఈసందర్భంగా ఉపాధిహామీ పనులకు ఎక్కువ మంది కూలీలు వచ్చేట్లు చూడాలని పంచాయతీ కార్యదర్శి మిథున్‌కు సూచించారు. అనంతరం గోబర్ గ్యాస్‌ను పరిశీలించారు. కార్యక్రమంలో సర్పంచ్ పంద్రం సుగుణ, గ్రామస్తులు పాల్గొన్నారు.

పండుగలు ప్రశాంతంగా జరుపుకోవాలి

ఇచ్చోడ: పండుగలను శాంతియుతంగా జరుపుకోవాలని ఉట్నూర్ డీఎస్పీ సీహెచ్ నాగేందర్ అన్నారు. శనివారం ఇచ్చోడ పోలీస్‌స్టేషన్ ఆవరణలో శాంతి సమావేశంలో నిర్వహించారు. ఈనెల 22న అయోధ్యలో నిర్వహించే రాముని విగ్రహ ప్రతిష్ఠాపన సందర్భంగా ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలన్నారు. ర్యాలీలు, డీజేలకు అనుమతులు లేవన్నారు. ప్రతిఒక్కరూ పోలీసు శాఖకు సహకరించాలని కోరారు. సమావేశంలో ఇచ్చోడ సీఐ చంద్రశేఖర్, ఎంపీపీ నిమ్మల ప్రీతంరెడ్డి, సర్పంచ్ చౌహాన్ సునీత, ఎస్సై నరేశ్, ఉప సర్పంచ్ లోక శిరీష్‌రెడ్డి, కొడప జాలైజాకు, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డీఎస్పీ నాగేందర్

ఎమ్మార్పీ లేని సిగరెట్లు అమ్మొద్దు

● పొగాకు నియంత్రణ అధికారి శ్రీధర్

అదిలాబాద్: ఎమ్మార్పీ లేని సిగరేట్లను అమ్మడం నేరమని జిల్లా పొగాకు నియంత్రణ విభాగం అధికారి శ్రీధర్ మెట్పల్లి వార్ అన్నారు. శనివారం ఆదిలాబాద్ పట్టణంలోని దస్నాపూర్‌లోని పలు దుకాణాల్లో తనిఖీలు చేపట్టారు. నిబంధనలకు విరుద్ధంగా పోగాకు ఉత్పత్తులను అమ్ముతున్న ముగ్గురు దుకాణాదారులకు జరిమానాలు విధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దుకాణదారులు తాము అమ్మే పొగాకు ఉత్పత్తులపై తయారీ డేట్, ఎమ్మార్పీ వంటి పూర్తి సమాచారం ఉండాలన్నారు. బహిరంగ ధూమపానం నేరం అనే హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. 18 ఏళ్ల లోపు పిల్లలకు పొగాకు ఉత్పత్తులు విక్రయించొద్దని సూచించారు. అనుమతి లేని పొగాకు ఉత్పతులు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సభ్యులు శ్రీకాంత్, చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు.



జరిమానా విధిస్తున్న శ్రీధర్

సమాచారం

22న పత్తి కొనుగోళ్లు బంద్

బోథ్: బోథ్ వ్యవసాయ మార్కెట్ పరిధిలోని బోథ్, సొనాల, పొచ్చెర, నేరడిగొండ మండలాల్లోని సీసీఐ పత్తి కొనుగోళ్లను ఈనెల 22న నిలిపి వేస్తున్నట్లు మార్కెట్ కమిటీ కార్యదర్శి దేవన్న తెలిపారు. అయోధ్యలో శ్రీరాముని విగ్రహ ప్రాణప్రతిష్ఠాపన సందర్భంగా కొనుగోళ్లను బంద్ చేస్తున్నట్లు పేర్కొన్నారు. 23న యధావిధిగా కొనుగోళ్లు ఉంటాయన్నారు.

ఎదులాపురం: ఈనెల 22న సీసీఐ, ప్రైవేటు వ్యాపారస్తుల ఆధ్వర్యంలో పత్తి కొనుగోలు చేయడం నిలిపివేస్తున్నట్లు ఆదిలాబాద్ మార్కెట్ కార్యదర్శి ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం పత్తి కొనుగోలు యధావిధిగా జరుగుతాయన్నారు.

ఈనెల 24న జాబ్‌మేళా

అదిలాబాద్‌టౌన్: ఆదిలాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఆర్ట్స్, కామర్స్ డిగ్రీ కళాశాలలో ఈనెల 24న జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ జలగం అనిత ప్రకటనలో తెలిపారు. 2023లో డిగ్రీపాస్ అయిన వారు, 2024లో పూర్తి చేసుకోబోతున్న విద్యార్థులు అర్హులన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు రెజ్యూమ్, ఫొటోలతో ఉదయం 10 గంటలకు కళాశాలలో హాజరుకావాలని కోరారు. వివరాలకు 98872 62227 సంప్రదించాలన్నారు.

25న డిజిటల్ పార్క్ ప్రారంభిస్తాం

నార్నూర్: జిల్లాలోనే ఆదర్శంగా ఉండేలా మాన్కాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో డిజిటల్ పార్క్‌ను నిర్మిస్తున్నామని సర్పంచ్ రాథోడ్ సావిందర్ అన్నారు. శనివారం గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న డిజిటల్ పార్క్ పనులను పరిశీలించారు. వాలీబాల్ కోర్ట్‌తో పాటు వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈనెల 25న డిజిటల్ పార్క్ ప్రారంభించడానికి సన్నాహాలు చేస్తున్నట్లు తెలిపారు. ఆయన వెంట గ్రామస్తులు నారాయణ, తదితరులు ఉన్నారు.

సంక్షిప్త వార్తలు..

డైరీ ఆవిష్కరణ

ఆదిలాబాద్‌టౌన్: తెలంగాణ రాష్ట్ర గజిటెడ్ హెడ్ మాస్టర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ముద్రించిన క్యాలెండర్, డైరీలను శనివారం డీఈవో టి.ప్రణీత ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ముజఫర్ హుస్సేన్, ప్రధాన కార్యదర్శి సూర్యకాంత్, హుర్ బాను, నీలా దేవి, వీరేందర్ బోరేకర్, శశికళ, గజేందర్, దేవిదాస్, కంటే నర్సయ్య, రమేశ్ రెడ్డి పాల్గొన్నారు.

మంత్రి తుమ్మలను కలిసిన డీసీసీబీ చైర్మన్

కైలాస్‌నగర్: రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావును ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. హైదరాబాద్‌లోని సచివాలయంలో మంత్రిని కలిసిన ఆయన శాలువాతో సత్కరించారు. పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు.

పరీక్ష ప్యాడ్లు పంపిణీ

బోథ్: సొనాల గ్రామంలోని జెడ్పీఎస్ఎస్ పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు అంబేద్కర్ సంఘం సభ్యులు పరీక్ష ప్యాడ్లు శనివారం పంపిణీ చేశారు. విద్యతోనే ఉన్నత శిఖరాలను ఎదగవచ్చని సంఘం అధ్యక్షుడు భగత్ ప్రవీణ్ అన్నారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి నరేశ్, సభ్యులు రమేశ్, అమృత్ రావుపాటిల్, సొన్న హరీష్, లంక విజయ్, దినేష్, అనిల్, లక్ష్మణ్, అరవింద్, శివ, రాహుల్, దశరథ్ పాల్గొన్నారు.

ఘనంగా పల్లకి సేవ

బోథ్: మండలంలోని వేంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా శ్రీవారి విగ్రహమూర్తులను పల్లకిపై ఉంచి పల్లకి సేవ నిర్వహించారు. అనంతరం పూజారి పండరి ఆధ్వర్యంలో భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధికి సహకరించాలి

ఇచ్చోడ: గ్రామాభివృద్ధికి ప్రతిఒక్కరూ సహకరించాలని మేజర్ పంచాయతీ సర్పంచ్ చౌహాన్ సునీత అన్నారు. శనివారం పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన గ్రామసభలో పాల్గొని మాట్లాడారు. ఇచ్చోడ మేజర్ పంచాయతీ పరిధిలో ప్రతీ కాలనీలో సీసీరోడ్డు, డ్రెయినేజీలు నిర్మించినట్లు తెలిపారు. రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపీవో రమేశ్, ఉప సర్పంచ్ లోకశిరీష్‌రెడ్డి, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.